W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-3-2025



## సీతారామ ప్రాజెక్ట్ వేగం పెంచిన ప్రభుత్వం

- లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు
- ఖమ్మం - భద్రాద్రి జిల్లాలకు గోదావరి వరం.
- సీతారామ ప్రాజెక్ట్ సమీక్షించిన మంత్రి తుమ్మల
- కృష్ణా జలాల పంపిణీలో కేంద్రం అన్యాయం.
- వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాల తరలింపు
- సాగర్ ఆయకట్టు రైతులకు భారీ ఊరట
- తెలంగాణ సాగునీటి భద్రతకు సీతారామ ప్రాజెక్ట్ గుండెకాయ - సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

02



## ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ మోసం

- ప్లాట్లు కొనుగోలు చేసేముందు జాగ్రత్త!
- అమ్మపాలెం భూకుంభకోణం
- రైతులకు నష్టం, ప్రజలకు మోసం!
- అక్రమ భూసేకరణ, తప్పుడు అనుమతులు.
- రేరా, డిటిసిపి అనుమతుల్లేకుండా ప్లాట్ల విక్రయం.
- భవిష్యత్తులో సమస్యలు!
- భూమి వివాదాలు, కోర్టు కేసులు.
- ఇండో-ఖతార్ వెంచర్‌లో పొరపాట్లు వద్దు!

06




08




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఉత్కంఠకు తెర

## శ్రీపాల్ రెడ్డికి ఘన విజయం

- హోరాహోరీగా సాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
- రెండో ప్రాధాన్యత ఓట్లే గెలుపును నిర్ణయించిన కీలక అంశం.
- ఉపాధ్యాయ వర్గాల్లో సంబరాలు - పీఆర్టీయూ శ్రేణుల్లో ఆనందం
- గెలుపును భవిష్యత్ ఉద్యమాలకు అంకితంగా సద్వినియోగం చేస్తానన్న శ్రీపాల్ రెడ్డి

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠభరితంగా మారి చివరికి శ్రీపాల్ రెడ్డిని గెలుపు వరించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లు అత్యంత కీలకంగా మారాయి. ఎలిమినేషన్ ప్రక్రియలో ముందంజలో ఉన్న అభ్యర్థుల బలం మారుతూ ఉండటంతో పోటీ చివరి రౌండ్ల వరకూ ఉత్కంఠంగా సాగింది. చివరికి రెండో ప్రాధాన్యత ఓట్ల కౌంటింగ్ పూర్తయిన తర్వాతే విజేత ఖరారైంది. కఠిన పోటీ మధ్య శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికై ఘన విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో మొత్తం 24,135 ఓట్లు పోలయ్యాయి.

ఖమ్మం - మహా

యాసంగి పంటలను సంరక్షించేలా

## అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- రాబోయే 10 రోజుల పాటు అధికారులు
- అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

08





# సీతారామ ప్రాజెక్ట్ వేగం పెంచిన ప్రభుత్వం

- లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు
- ఖమ్మం - భద్రాద్రి జిల్లాలకు గోదావరి వరం
- సీతారామ ప్రాజెక్ట్ సమీక్షించిన మంత్రి తుమ్మల
- కృష్ణా జలాల పంపిణీలో కేంద్రం అన్యాయం
- వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాల తరలింపు
- సాగర్ ఆయకట్టు రైతులకు భారీ ఊరట

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం సుదీర్ఘ ప్రణాళికలు రూపొందిస్తోంది. ముఖ్యంగా, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోతల పద్ధతిలో తరలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతోంది. అయితే, కేంద్ర ప్రభుత్వం జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం చేస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ అంశంపై కేంద్ర జలశక్తి మంత్రిని కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారు. మరోవైపు, సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుంది.

### సీతారామ ప్రాజెక్ట్ పనులపై మంత్రి తుమ్మల సమీక్ష

సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నిర్మాణంలో ఉన్న పంప్ హౌస్, ఇతర కీలక నిర్మాణాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు తరలిస్తారు. పంప్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత, గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించనున్నారు. దీని ద్వారా సాగర్ ఆయకట్టుకు నీటి లభ్యత పెరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### తెలంగాణ హక్కుల కోసం ఢిల్లీలో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

తెలంగాణకు సరిపడా నీటి కేటాయింపులు లేవన్న కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రిని కలుసుకోనున్నారు. కృష్ణా నది జలాల పంపిణీలో కేంద్రం నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు నష్టం జరుగుతుండటాన్ని అధికారికంగా ప్రస్తావిస్తూ, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది. తెలంగాణకు రావాల్సిన వాటా నుంచి తక్కువ నీరు కేటాయించడం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికార వర్గాలు అంటున్నాయి.

### దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం వివక్ష?

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందన్న ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు కేంద్రం నిధులు తగ్గించడం, అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా జలాల పంపిణీ విధానాన్ని రూపొందించడం వివాదాస్పదంగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తోందని రాజకీయ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేకంగా నీటి కేటాయింపుల్లో తెలంగాణను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

## రాజీవ్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీరు

సూర్యాపేట, నల్గొండ జిల్లాల సాగునీటి అవసరాలను తీర్చేందుకు రాజీవ్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయనున్నారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్ట్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు తరలించడంతో సాగర్ ఆయకట్టుకు నీటి నిల్వ పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రణాళిక అమల్లోకి వస్తే, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో సాగునీటి లభ్యత మెరుగవుతుంది. రైతులకు సాధారణంగా వచ్చే నీటి కొరత సమస్యలు తగ్గుతాయి.

## లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించనున్నారు. దీని వల్ల సాగర్ ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. లక్షా 30 వేల ఎకరాల్లో సాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రైతులు మంచి పంటలను పండించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ పూర్తికావడానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏ ఆటంకాలు కలగకూడదని, అధికారులు వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణ సాగునీటి భవిష్యత్తుకు కీలకం

తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి భద్రత కల్పించేందుకు గోదావరి జలాల వినియోగం కీలకంగా మారింది. ఈ క్రమంలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం వల్ల భవిష్యత్‌లో రాష్ట్రానికి సాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండే అవకాశముంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సాగునీటి భవిష్యత్తు మరింత మెరుగుపడనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ఏ విధంగానైనా కృషి చేయాలని సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోంది.

# భూమి వివాదం - కత్తులతో ఘర్షణ

**అశ్వారావుపేట/దమ్మపేట, మార్చి 3, మహా:** భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. కత్తులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామంలో సోమవారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన కౌలూరి వెంకటేశ్వరరావు, కౌలూరి రామకృష్ణ కుటుంబానికి, కౌలూరి సంజీవరావు, కౌలూరి ఏసుబాబు కుటుంబానికి మధ్య గత కొంతకాలంగా భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. సోమవారం పొలానికి వెళ్లిన ఇరు వర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. కత్తులతో దాడి చేసుకోవడంతో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. గాయపడిన వారిని దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భూ వివాదాలు గ్రామాల్లో తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియంత్రణ అవసరమంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.








# అర్జీలను పరిష్కరించాలి



**ఖమ్మం, మార్చి - 03: మహా:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.
సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలను చర్చించారు. కలెక్టర్ ముందుగా ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ను పరిశీలించారు. ప్రతి అర్జీ పూర్తిగా డిజిటల్ రికార్డింగ్ చేసి, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీకరించిన అర్జీలను స్కానింగ్ చేసి, ప్రతి ఫైల్‌ను స్పష్టంగా కనిపించేలా డిజిటలైజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అదనంగా చేయూత పెన్షన్ సహాయక కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పింఛన్ల పంపిణీలో వచ్చే జాప్యాన్ని నివారించి, లబ్ధిదారులకు వాపసీ ఇవ్వకుండా సేవలు అందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. నిబంధనల ప్రకారం పింఛన్ల మంజూరును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి రాములు తన భూమి గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లిందని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సత్తుపల్లి తహసిల్దార్‌కు రాస్తూ తక్షణమే భూమి పరిశీలన చేసి, గిరిజనుడికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్‌కు చెందిన సి. హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపారం నిమిత్తం బ్యాంకు రుణం పొందేందుకు సహాయం చేయాలని కోరారు. దివ్యాంగ కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి మంజూరు చేయాలని ఆయన అభ్యర్థించగా, కలెక్టర్ పీడీ మెప్మా అధికారిని ఆదేశించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అధికారులపై నిఘా.. నిర్లక్ష్యానికి తావు లేదు

జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు తెలిపారు. పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిశీలించి పరిష్కరించాలని, లేదంటే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# రవన్న వర్ధంతి సభకు హాజరుకావాలి




**ఖమ్మం-మహా:** విప్లవోద్యమ నాయకుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను మార్చి 9న ఉదయం 11 గంటలకు ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తెలిపారు. రవన్న రెండు తెలుగు రాష్ట్రాల్లో విప్లవోద్యమానికి కీలక నాయకుడిగా పని చేశారని, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, న్యూడెమోక్రసీ పార్టీలకు 25 సంవత్సరాలపాటు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ, మైదాన ఉద్యమాల్లో తన జీవితం అంకితం చేసిన నాయకుడని, అతివాద, అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా పార్టీ అంతర్గత పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. 2016లో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా ఆయన మరణించారని చెప్పారు. ఈ సభలో డీ. రమేష్ పట్నాయక్, కె. సతీష్ చందర్, కేజీ. రామచందర్ వంటి మేధావులు ప్రసంగించనున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు.

# విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా 'విద్యుత్ ప్రజావాణి'

**ఖమ్మం-మహా:** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని తక్షణమే లేదా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. 2024 జూన్ 17న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అప్పటి నుంచి ఇది వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సర్కిల్ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల ప్రధాన ఫిర్యాదులు విద్యుత్ బిల్లుల సమస్యలు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, క్యాటగిరి మార్పులు, పేరు మార్పులు, ప్రమాదకరంగా ఉన్న స్థంబాలపైనే ఎక్కువగా నమోదవుతున్నాయి.

# ఆయకట్టు చివర భూములకు నిరంతరం నీరందించండి

**నేలకొండపల్లి, మార్చి 3 మహా:** ఆయకట్టు చివర భూములకు నిరంతరం సాగు నీటిని సరఫరా చేయాలని రైతాంగం అధికారులను కోరారు. మండలం లోని సుర్దేపల్లి, చెన్నారం గ్రామాలలో పాలేరు పాత కాలువ ను మండల స్థాయి అధికారుల బృందం నీటి సరఫరా ను పరిశీలించారు. ఆయకట్టు భూములను సందర్శించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు....సాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆయకట్టు పంటలు ఎండిపోతున్నాయని....వారబంధీ కాకుండా కనీసం మూడు రోజులకొకసారి నీటిని అందించాలని కోరారు. వరి మొత్తం బిర్రుపొట్ట మీద ఉందని...నీటి తడులు అందకపోతే పంటలు చేతికి రావటం కష్టమని వాపోయారు. పాలేరు పాత కాలువ కు 200 క్యూసెకుల నీటిని విడుదల చేసినందున్న రైతులు వాటిని పొదుపు. గా వాడుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని అన్నారు. నీటి సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. మాణిక్యరావు ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏడీఏ. బీ.సరిత, ఏవో యం. రాధ, ఇరిగేషన్ ఏఈ లు నరేష్, మదీనా, ఏఈవో లు అవినాష్. దుర్గాభవాని, అరవింద్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధు సుందర రావు , రైతు ప్రతినిధి గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు హామీల అమలుపై పోస్ట్ కార్డ ఉద్యమం

**ఖమ్మం, మార్చి - 03: మహా:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలను చర్చించారు. కలెక్టర్ ముందుగా ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ను




పరిశీలించారు. ప్రతి అర్జీ పూర్తిగా డిజిటల్ రికార్డింగ్ చేసి, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీకరించిన అర్జీలను స్కానింగ్ చేసి, ప్రతి ఫైల్‌ను స్పష్టంగా కనిపించేలా డిజిటలైజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అదనంగా చేయూత పెన్షన్ సహాయక కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పింఛన్ల పంపిణీలో వచ్చే జాప్యాన్ని నివారించి, లబ్ధిదారులకు వాపసీ ఇవ్వకుండా సేవలు అందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. నిబంధనల ప్రకారం పింఛన్ల మంజూరును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్‌కు చెందిన సి. హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపారం నిమిత్తం బ్యాంకు రుణం పొందేందుకు సహాయం చేయాలని కోరారు. దివ్యాంగ కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి మంజూరు చేయాలని ఆయన అభ్యర్థించగా, కలెక్టర్ పీడీ మెప్మా అధికారిని ఆదేశించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

FOLLOW: @ANNTELUGU
4-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రత్యేక కౌంటర్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం-మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రెవెన్యూ కలెక్షన్ ప్రగతిని మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య సమీక్షించారు. రెవెన్యూ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను సందర్శించి, బిల్ కలెక్టర్లతో సమావేశమై ఇప్పటివరకు వసూలైన పన్నుల స్థితిగతులను సమీక్షించారు.



### బకాయిలపై సమీక్ష

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గత ఏడాది చెల్లించాల్సిన పన్నులు ఎంత మేరకు వసూలయ్యాయి? ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి? గతేడాది కట్టని వారు ఎంతమంది ఉన్నారు? అనే విషయాలను అధికారులతో చర్చించారు. గత సంవత్సరం పన్ను కట్టని వారికి రెడ్ నోటీసులు జారీ చేశారా? ఇప్పటివరకు ఎంతమందికి రెడ్ నోటీసులు ఇచ్చారు? అని అడిగి తెలుసుకున్నారు.

### రెడ్ నోటీస్ ఇచ్చినవారిపై కఠిన చర్యలు

రెడ్ నోటీస్ ఇచ్చినప్పటికీ ఇంకా చెల్లించని భవనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని భవనాలు సీజ్ చేశారో వివరాలను బిల్ కలెక్టర్లను, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. బకాయిలు ఉన్న వారందరికీ వ్యక్తిగతంగా వెళ్లి పన్ను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెద్ద బకాయిదారుల వద్దకు వెళ్లి, వారిని పన్ను చెల్లింపుకు ప్రేరేపించాలని అధికారులను ఆదేశించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఇంటికి, షాప్‌కు వారు ఎంత పన్ను కట్టాలనేది తెలియజేయాలని సూచించారు. పన్ను చెల్లింపులపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

### 100% వసూళ్ల లక్ష్యం

**ఈ నెలాఖరులోగా బిల్ కలెక్టర్లు తమకు అప్పగించిన డివిజన్లలో 100% ఇంటి పన్ను, పంపు పన్ను వసూలు అయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. పన్ను వసూలు విషయంలో మున్సిపల్ విభాగం అధిక స్థాయిలో కృషి చేయాలని, అన్ని చెల్లింపులు సమయానికి పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.**

## ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలి

**ఖమ్మం - మహా:** ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేసి క్వింటా ఒక్కింటికి రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో రాను రాను ధరను తగ్గిస్తున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, మాస్లైన్ పార్టీలు అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నేతలు మాట్లాడుతూ ఖమ్మంలో ప్రధాన పంటల్లో మిర్చి కూడా ఒకటని ఈ ఏడాది అననుకూల వాతావరణ పరిస్థితులు ఇతరత్రా కారణాలతో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటా రూ. 20వేలకు విక్రయించిన మిర్చి ఇప్పుడు కేవలం రూ.12 వేల నుంచి రూ.13వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఖమ్మంలో మిర్చి సాగుకు అనుకూలంగా మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా రూ.25వేల చొప్పున కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పక్షాల నేతలు తాతా మధు, సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, పోతినేని సుదర్శన్రావు, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, అడపా రామకోటయ్య, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, సుధాకర్, బాగం ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ గుట్టలో మట్టి తవ్వితే కఠిన చర్యలు

**నేలకొండపల్లి, మార్చి 3 మహా :** అనుమతులు లేకుండా ప్రభుత్వంకు చెందిన గుట్టల నుంచి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు హెచ్చరించారు. కట్టుకాచారం గుట్టల నుంచి మట్టి తరలింపు పై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సోమవారం గుట్టను సందర్శించారు. కాగా ఆ సమయంలో అక్కడ ఎలాంటి ఆ తవ్వకాలు లేకపోవటంతో స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కు చెందిన గుట్టల నుంచి మట్టి తీస్తే సహించేది లేదని హెచ్చరించారు. చివరకు రైతులకు అవసరాల కోసమైనా సరే... మైనింగ్, రెవిన్యూ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గుట్టల వద్ద మట్టి తరలించంకుండా ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేస్తామని అన్నారు. గుట్ట సమీపంలో ఎక్కడైనా జెసీబీలు, ట్రాక్టర్లు కనిపిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. మట్టి తరలించే వారిని గుర్తించి ట్రాక్టర్లు, జెసీబీ వారి కదలికల పై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమాలకు జీవితాన్ని త్యాగం చేసిన రవన్న

**కారేపల్లి, మహా:** ఉద్యమాలకు జీవితాన్ని రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) త్యాగం చేశారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన మాస్‌లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యూడెమొక్రసీ రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అతివాద, అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా జరిగిన అంతర్గత పోరాటంలో విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు దళఢంగా నిలబడ్డారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి టీ ర%ఝు%్లనీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు గుగులోత్ తేజ నాయక్, ఎన్వీ రాకేష్, ధారావత్ సక్రు, పుల్లకాని సత్తిరెడ్డ, బాలు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను పూర్తిచేయాలి

**ముదిగొండ మార్చి 03 మహా:** ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5 న ఖమ్మం నగరంలో మాదిగల మహా డప్పు ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు చెప్పారు.ఈనెల 4 నుండి 10 వరకు జిల్లా, మండల కేంద్రాల్లో మాదిగల మహా డప్పు ప్రదర్శన నిర్వహించాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వ్యవస్థాపకధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల ముదిగొండలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన సోమవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది,ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని,ఎస్సీ వర్గీకరణను ఏ,బి,సి గ్రూపులుగా కాకుండా ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలన్నారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇద్దరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 5 ఖమ్మం కేంద్రంలో జరిగే డప్పుల మహా ప్రదర్శనలో మాదిగ జాతి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనలకు గ్రామ,మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు య%శీ%ద్రాతి నాగరాజుమాదిగ,నజీమ్ పాషా,సాయి, విజయ్ కుమార్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య మృతి

**కారేపల్లి, మహా:** సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారేపల్లి మండలం చీమలపాడు కి చెందిన ఎరిపోతు నాగయ్య(62) సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. నాగయ్య మృతదేహాన్ని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సంతాప సభలో నేతలు మాట్లాడుతూ పార్టీని, కార్యకర్తలపై శత్రువుల వివిధ రూపాలలో చేసిన దాడుల నుండి రక్షించటంతో ముందుడి రక్షణ కవచంలా నిలిచారన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, వల్లబోయిన కొండలరావు, ఎరిపోతు భద్రయ్య, మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, రాసబంటి పుల్లయ్య, కరపటి సీతారామయ్య, పోతురాజు చందర్రావు, పాటి రంగయ్య, భారత లక్ష్మి, బానోత్ కిషన్, రేమల్లె వీరస్వామి, రేమల్ల బాబు, రణధీర్ పాల్గొన్నారు.



# కన్నుల పండుగ సీతారాముల.. రాధాకృష్ణ కళ్యాణోత్సవాలు



**కామేపల్లి ఫిబ్రవరి 3 ( మహా):** సద్గురు శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతి మందిరంలో సోమవారం శ్రీ సీతారామచంద్రల రుక్మిణి సహిత రాధాకృష్ణ స్వాముల కళ్యాణ ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండగ జరిగాయి అవధూతేంద్ర సరస్వతీ స్వామి స్మృతి మందిర 30 వార్షికోత్సవాలు ఏడు రోజులు పాటు హరే రామ సంకీర్తన సప్తహం జరిగాయి అనంతరం స్వామివారి హారతితో ముగిశాయి ఈ సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవాల్లో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొని కళ్యాణోత్సవాలు తిలకించారు బలగం భార్గవ శర్మ సాయి రామకృష్ణ నరసింహా శర్మ నేతృత్వంలో జరిగిన కళ్యాణోత్సవాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గోట్టపర్తి శివాజీ మహంకాళి రామ నరసింహ గుప్తా పోరండ్ల నెహ్రూ కేశగాన్ని వెంకటేశ్వర్లు సర్వ లక్ష్మి స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ వ్యవసాయ అధికారి తారా దేవి హరి నాయక్ బండి శ్రీనివాస్ రామ నరసయ్య హనుమంతరావు సైదులు అచ్చయ్య హరిజనగ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రాయల నాగేశ్వరరావు హర్షం

**ముదిగొండ మార్చి 3 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి)ను 50 పడకల ఆసుపత్రిగా మారుస్తూ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జీవో జారీ చేశారని గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జీవో నెంబర్ 65 విడుదల చేస్తూ రూ 22 కోట్లు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు.దీంతో మండల ప్రజలకు మరింతగా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని రాయల చెప్పారు.

# ముదిగొండ పిహెచ్సి 50 పడకల ఆస్పత్రిగా మార్పు

**ముదిగొండ మార్చి 3మహా:** మండల కేంద్రమైన ముది గొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి) తోపాటు, ఎర్రుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆస్పత్రిగా నిర్మాణం చేసే దిశగా మారుస్తూ మధిర శాసనసభ్యులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం జీవో నెం 65 జారీ చేశారు.50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి రూ 22 కోట్లు నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు తెలిపారు.దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన పూర్తి చెయ్యాలి



**మధిర మార్చి 3 మహా:** ఎస్సీ వర్గీకరణలో జస్టిస్ షమీం అక్తర్ ఇచ్చిన నివేదికలో లోపాలను సవరించి త్వరితగతన వర్గీకరణ పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పట్టణ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల రాజా మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయం లో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక లో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణను ఏబిసి గ్రూపులుగా కాకుండా ఏబిసిడి గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలని మరియు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇద్దరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ఈ నెల నాలుగు నుంచి పది వరకు జరిగే డప్పుల ప్రదర్శన లో భాగంగా ఈ నెల ఐదు న ఉదయం పది గంటలకు ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనలకు గ్రామ మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే ఈ నెల ఎనిమిదిన మధిర మండల కేంద్రంగా జరిగే మధిర మండల మాదిగల మహా డప్పు ప్రదర్శన కూడా విజయవంతం చేయాలని కోరాటం జరిగింది కార్యక్రమంలోఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ మధిర మండల అధికార ప్రతినిధి దోర్నాల ఆంజనేయులు మాదిగ ఎం ఈ ఎఫ్ మధిర మండల నాయకులు పార్షపు ఏనూక మాదిగ మండల సీనియర్ బాధ్యులు రాయబారపు దాస్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు ఇర్మియ మాదిగ పాల్గొన్నారు.



# ఖమ్మంలో వైద్య విప్లవం

## రెండు నూతన ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి

- ముధిగొండ, యెర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రులకు ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్
- గ్రామీణ ఆరోగ్య సంరక్షణకు కొత్త మార్గం.. రూ.44 కోట్ల నిధులతో మెరుగైన వైద్య వసతులు
- ప్రజలకు అందుబాటులోకి అత్యాధునిక వైద్య సేవలు

**ఖమ్మం -మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని ప్రధానంగా పరిగణిస్తూ, వైద్య వసతుల విస్తరణలో మరో కీలక ముందడుగు వేసింది. ఖమ్మం జిల్లాలోని ముధిగొండ, యెర్రుపాలెంలో 50 పడకల సామూహిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.44 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ ఆసుపత్రుల ద్వారా గ్రామీణ ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రతిపాదన మేరకు, ప్రభుత్వం ముధిగొండ, యెర్రుపాలెం ఆసుపత్రుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. రూ.22 కోట్లు చొప్పున మొత్తం రూ.44 కోట్ల నిధులు విడుదల చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులను రాష్ట్ర వైద్య విభాగం ఆధ్వర్యంలో వినియోగించనున్నారు. ఈ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సంరక్షణ, శిశు ఆరోగ్యం, ప్రాథమిక వైద్య సేవలు, ల్యాబ్ పరీక్షలు, 24 గంటలు అందుబాటులో ఉండే అత్యవసర చికిత్స వంటి సేవలు అందించనున్నారు. గామీణ ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వ రంగ వైద్య సేవల విస్తరణలో ఇది మరో ముఖ్యమైన ముందడుగు. ముధిగొండ, యెర్రుపాలెం ఆసుపత్రులు భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక వైద్య సేవలను అందించేలా అభివృద్ధి చేయనున్నారు.

### ప్రజా ప్రతినిధుల హర్షం

ఈ నిర్ణయంపై ముధిగొండ, యెర్రుపాలెం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. “దీర్ఘకాలంగా ఆసుపత్రి కోసం ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా కోసం గొప్ప వరం” అంటూ స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ ఆసుపత్రుల ప్రారంభంతో ఖమ్మం జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. త్వరలో ఆసుపత్రుల నిర్మాణ పనులు ప్రారంభమై, ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించనున్నాయి.

# నేటి నుంచి ఇసుక కూపన్లు జారీ

**ముదిగొండ మార్చి 03 మహా:** మండలంలోని మంగళవారం నుంచి ఇసుక కూపన్లను మంజూరు చేయనున్నట్టు తాహశీల్దార్ కె సునీతఎలిజిబెత్ సోమవారం తెలిపారు.మండలపరిధిలో గంధసిరి, పెద్దమండవ మున్నేర్ల ప్రాంతంలో ఇసుకను రవాణా చేసుకునేందుకు కూపన్లు జారీ చేస్తున్నామన్నారు.ఒక్క ట్రాక్టర్ ట్రక్కు ఇసుక కోసం రూ.1500 బ్యాంకులో డిడి చెల్లించి,తాహశీల్దార్ కార్యాలయంలో డిడి డ్రాఫ్టన్ అందజేసి కూపన్ తీసుకోవాలని ఆమె చెప్పారు.రోజుకు ఒక ట్రాక్టర్ తో ఇసుక రవాణా చేసేందుకు ఒక కూపన్ మాత్రమే జారీ జారీ చేస్తామన్నారు.కూపన్లు ఇస్తున్నారని ఇదే అదునుగా భావించి ఇసుక అక్రమానికి పాల్పడితే అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ కె సునీతఎలిజిబెత్ హెచ్చరించారు.





# జమ్మిగూడెం అంగన్వాడీ కేంద్రం దుస్థితి


**అశ్వారావుపేట, మార్చి 3, మహా:** చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రం వారికి సురక్షితమైన వాతావరణాన్ని అందించాల్సింది పోయి కనీస వసతులు లేక ఇబ్బందిగా మారింది. అశ్వారావుపేట మండలం జమ్మిగూడెంలోని అంగన్వాడీ కేంద్రం ప్రహరీ గోడ లేకుండా ఉండడంతో చిన్నారుల భద్రతపై ప్రశ్నలు ఎదురు కావడంతో పాటు, ఆట స్థలాన్ని రాళ్లు, రప్పలు, మొక్కలు ఆక్రమించడంతో పిల్లలు ఆడుకోవడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడింది. ఈ అంశంపై సిడిపివోను ప్రశ్నించగా, తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించానని, సంబంధిత సూపర్వైజర్‌ను సంప్రదించాలని సూచించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు, అలాగే శాసన సభ్యుడికి తెలియజేసినట్లు చెప్పారు. త్వరలోనే అంగన్వాడీ కేంద్రాన్ని ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ప్రీస్కూల్ స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఈ కేంద్రం మాత్రం ఇప్పటికీ కనీస సదుపాయాల కోసం ఎదురుచూస్తోంది. హామీలు కాదని, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని త్వరగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు




# ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ మోసం

- ప్లాట్లు కొనుగోలు చేసేముందు జాగ్రత్త!
- అమ్మపాలెం భూకుంభకోణం
- రైతులకు నష్టం, ప్రజలకు మోసం!
- అక్రమ భూసేకరణ, తప్పుడు అనుమతులు
- రేరా, డిటిసిపి అనుమతుల్లేకుండా ప్లాట్ల విక్రయం
- భవిష్యత్తులో సమస్యలు!
- భూమి వివాదాలు, కోర్టు కేసులు
- ఇండో-ఖతార్ వెంచర్‌లో పొరపాట్లు వద్దు!


ఇండో-ఖతార్ ప్రాజెక్టు (రియల్ ఎస్టేట్) వారికి కొణిజర్ల మండలము, అమ్మపాలెం గ్రామ పరిధిలో 41 ఎకరాల విస్తరణములో File No. 425801/LP/GP/202452/0025/2024, Dated : 11-08-2024 ప్రాజెక్టుకు సుడా నుండి అక్రమంగా అనుమతులు పొందడం జరిగింది.. అంతేగాక ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు యాజమాన్యం రేరా అనుమతుల్లు లేకుండా ప్లాట్లు విక్రయించడం జరుగుచున్నది. ప్రిలాంచ్ పేరుతో ప్లాట్ల విక్రయాలు జరుగుచున్నాయి. అంతేగాక డిటిసిపి ఉల్లంఘనలు భారీ స్థాయిలో జరిగాయి. ఇండో ఖతార్ రియల్ ప్రాజెక్టు నందు పలు కోర్టు వివాదాలు, ప్రైవేటు వ్యక్తుల మధ్య పంచాయితీలు, నెలకొని ఉన్నాయి. భవిష్యత్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు తీవ్ర సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.

కావున ఇండో ఖతార్ రియల్ ఎస్టేట్ వెంచర్లు, ధర్మస్థలి, క్షేత్ర-2 లపై థర్డ్ పార్టీ వారిచే పూర్తి స్థాయిలో విచారణ జరిపించగలరని విజ్ఞప్తి.

మీ భవదీయుడు

(ఎన్. రాము)
ఇంటి నెం. 11-9-25,
బురహాన్‌పురం, ఖమ్మం - 507-003
సెల్ : 9441919630,
9490395901.

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం గ్రామ పరిధిలో ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ వెంచర్ పేరుతో భారీ భూకబ్జాలు, అక్రమ లావాదేవీలు చోటుచేసుకున్నట్లు సామాజిక కార్యకర్త ఎన్. రాములు వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రజలు మోసపోవకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరైన అనుమతులు లేకుండా, కోర్టు వివాదాలతో నడుస్తున్న ఈ ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అమ్మపాలెం గ్రామంలోని సర్వే నంబర్లు 594, 595, 11, 12, 18, 19, 20 ప్రాంతాల్లో చెరువుకు వెళ్లే జాలును మూసివేసి, దాని పై రోడ్డు నిర్మించి ప్లాట్లుగా విభజించడం జరిగింది. ఈ అప్రకటిత భూసేకరణ కారణంగా రైతుల పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. సర్వే నంబర్ 7లో 3 ఎకరాల 35 గుంటల ఇనాం భూమిని ఇండో-ఖతార్ ప్రాజెక్టు నిర్వాహకులు లేఅవుట్‌గా మార్చి అక్రమంగా విక్రయిస్తున్నారని ఎన్. రాములు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇనాం భూములను విక్రయించడానికి అనుమతి లేదు. 41 ఎకరాల 30 గుంటల వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా మార్చేందుకు అధికారులు, ప్రాజెక్టు నిర్వాహకుల మధ్య పెద్ద ఎత్తున లంచాల లావాదేవీలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. స్థంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) నుంచి అనుమతులు పొందేందుకు నీటిపారుదల శాఖ, జలవనరుల శాఖ ఇంజనీర్లకు లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చినట్లు సమాచారం. ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు నిర్వాహకులు రేరా అనుమతులు లేకుండానే ప్లాట్లను విక్రయిస్తున్నారు. డిటిసిపి నిబంధనలను ఉల్లంఘించి పెద్ద ఎత్తున మోసపూరిత లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రిలాంచ్ పేరుతో ప్రజలను ఆకర్షించి, అక్రమంగా ప్లాట్లను విక్రయిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ప్లాట్లు కొంటే భవిష్యత్తులో సంక్షోభమే

ఇండో-ఖతార్ రియల్ ఎస్టేట్ వెంచర్‌కు సంబంధించిన భూములపై పలు కోర్టు కేసులు ఉన్నాయి. కొన్ని భూములపై ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ కారణంగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారు భవిష్యత్తులో తీవ్ర సంక్షోభంలో పడే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఎన్. రాములు సూచించారు.

## అప్రమత్తంగా ఉండండి!

ఈ అక్రమ లావాదేవీల గురించి సంబంధిత ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేయాలని, బాధితులు న్యాయపరంగా పోరాడాలని రాములు పిలుపునిచ్చారు. ప్లాట్లు కొనుగోలు చేయడానికి ముందు రేరా, డిటిసిపి అనుమతుల గురించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# నగర అభివృద్ధికి పురోగమిస్తున్న చర్యలు

## ప్రజలకు మరింత చేరువగా సేవా కేంద్రాలు



**ఖమ్మం-మహా:** ఖమ్మం నగర పాలనను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా, ప్రజలకు సహాయంగా ప్రత్యేక సేవా కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి చర్చించి, అనుసరించాల్సిన విధివిధానాలను ఖరారు చేశారు.

### ప్రజలకు మరింత చేరువగా సేవా కేంద్రాలు

ప్రతి పురపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే నగర అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రాంతాల్లో ప్రత్యేక ప్రజా సహాయ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో అదనపు అధికారుల పర్యవేక్షణలో ఇవి నిర్వహించనున్నారు. పట్టణ ప్రణాళికలకు సంబంధించిన సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు ఈ కేంద్రాలు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటాయి.

### ప్రజలకు అందించే సౌకర్యాలు

ప్రజలు తమ దరఖాస్తుల స్థితి, ఆమోద ప్రక్రియ, అవసరమైన ధృవపత్రాలు, చెల్లించాల్సిన రుసుములు మొదలైన వివరాలను తెలుసుకునేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చు. అదనంగా, ప్రత్యేక సహాయవాణి ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వీలుగా వీటిని రూపొందించారు. నగర అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రాంతాల్లోని దరఖాస్తుల పరిశీలనను జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షించనున్నారు.

### ప్రత్యేక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

నగరాభివృద్ధి ప్రణాళికల అమలులో భాగంగా విక్రయించని భూముల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, భూముల నమోదు సమయంలో చెల్లించాల్సిన రుసుములను కచ్చితంగా వసూలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ భూములకు ఆనుకుని లేని భూభాగాలకు స్వయంచాలకంగా రుసుములను లెక్కించేందుకు ప్రత్యేక విధానం రూపొందించారు.

### ప్రజలకు రాయితీపై అవగాహన

భూములను కమబద్ధీకరించుకోవాలనుకునే వారు తక్కువ సమయంలో రుసుములు చెల్లించేందుకు వీలుగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రతి పురపాలక కమిషనర్ కనీసం పదిహేను మంది దరఖాస్తుదారుల రుసుములు స్వీకరించి, రెండు రోజుల్లో అనుమతులను జారీ చేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ అవకాశాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### సేవలపై ప్రజల్లో నమ్మకం పెంపు

ఈ చర్యల ద్వారా సేవలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచడంతో పాటు, పట్టణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం కృషి చేస్తోంది. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు ఈ నిర్ణయాలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సమావేశంలో స్పష్టం చేశారు.

07
FOLLOW: @ANNTELUGU
4-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# కబ్జాల నాగరాజు

## నీ అక్రమాల లెక్క తేలుస్తాం..

- ఆటో డ్రైవర్ వి నీకు ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి.. నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది
- అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..? బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై
- కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్

**ఖమ్మం, మార్చి 03, మహా:** కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు. సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు. నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు. ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు. రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు. పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తొలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు. సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుని మృతికి అర్చక సంఘం సంతాపం



**భద్రాద్రి - మహా:** భద్రాద్రి జిల్లా లక్ష్మీనగరం ధూప దీప నైవేద్య అర్చకులు ఆరుట్ల రాజగోపాల్ చార్యులు ఆకస్మిక మరణం పట్ల ధూప దీప నైవేద్య అర్చక సంఘం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అర్చకులు తీవ్ర సంతాపం ప్రకటించారు. రాష్ట్ర సంఘం తరపున అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పంపిన సంతాప సందేశాన్ని ప్రధాన కార్యదర్శి అన్నావజ్ఝల ప్రసాద్ శర్మ వారి కుటుంబానికి వినిపించారు. రాజగోపాల్ చార్యుల మరణం అర్చక సంఘానికి తీరని లోటు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పురాణం సుమన్ మాట్లాడుతూ, ఆరుట్ల రాజగోపాల్ చార్యులు అర్చకులందరికీ ఆదర్శనీయులు అని, సంఘానికి విశేష కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మునగలేటి రమేష్ శర్మ మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా అర్చక సంఘ ఆవిర్భావానికి ఆద్యుడు అని, వారి మరణం అర్చక సంఘానికి తీరని లోటు అని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి అంతిమ యాత్రలో అర్చకులు పాల్గొని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావజ్ఝల ప్రసాద్ శర్మ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మునగలేటి రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పురాణం సుమన్, కోశాధికారి కౌతా ప్రసాద్ శాస్త్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆమంచి సురేష్ శర్మ, నందుల ఉదయ్, మురళీ మోహన్ చార్యులు, కలిసిపూడి అంజనీ కుమార్, అర్చకులు పొడకంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం తరపున పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఎన్కౌంటర్ లో ముగ్గురు మావోలు మృతి

**మహా భద్రాచలం:** చతిస్గడ్ ధామ్ తారి జిల్లా, ఖళ్ళారీ పోలీస్టేషన్ పరిధిలోని మాదగిరి అడవులలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య చోటుచేసుకున్న ఎదురు కాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. 30 మంది మావోయిస్టులు సమావేశం అయ్యారానే సమాచారంతో డి ఆర్ జి బలగాలు మావోయిస్టు శిబిరాన్ని చుట్టుముట్టారు. ఈ ఎదురు కాల్పులలో కొంతమంది మావోలు తప్పించుకోగా, మరికొంత మందికి గాయాలు అయ్యాయని, వారికోసం చర్ఛ్ ఆపరేషన్ కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇంకా కాల్పులు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మావోయిస్టు శిభిరం ను డి ఆర్ జి బలగాలు ధ్వంసం చేశారు.

## గంజాయి పట్టుకోవడంలో మన అధికారులు సూపర్



**మహా భద్రాచలం:** గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులు సత్తా చాటి ఉన్నతాధికారులతో శెభాష్ అనిపించుకున్నారు . రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి రవాణాను అడ్డుకోవడంలో ప్రతిభ చూపించిన మొత్తం 86 మంది క్యాష్ అవార్డ్స్ తీసుకుంటే... వారిలో 72 మంది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందినవారే కావడం విశేషం. తెలంగాణా రాష్ట్రంలో ఈ సంవత్సరం పట్టుబడిన గంజాయిలో 90 శాతం భద్రాద్రి ఖమ్మం జిల్లాలకు చెందిన అధికారులు పట్టుకున్నదే కావడం గమనార్హం. ఈ మేరకు సోమవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతులు మీదుగా ఉమ్మడి జిల్లాకు చెందిన 72 మంది ఎక్సైజ్‌అధికారులు, సిబ్బంది క్యాష్ అవార్స్ తీసుకున్నారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలని కమలాసన్ రెడ్డి కోరారు . ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుంద%-%ని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్,సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్ లను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



## యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి.
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం , మార్చి- 03**: యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఉత్కంఠకు తెర

## శ్రీపాల్ రెడ్డికి ఘన విజయం

- హోరాహోరీగా సాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
- రెండో ప్రాధాన్యత ఓట్లే గెలుపును నిర్ణయించిన కీలక అంశం.
- ఉపాధ్యాయ వర్గాల్లో సంబరాలు - పీఆర్టీయూ శ్రేణుల్లో ఆనందం
- గెలుపును భవిష్యత్ ఉద్యమాలకు అంకితంగా సద్వినియోగం చేస్తానన్న శ్రీపాల్ రెడ్డి




**ఖమ్మం - మహా:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠభరితంగా మారి చివరికి శ్రీపాల్ రెడ్డిని గెలుపు వరించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లు అత్యంత కీలకంగా మారాయి. ఎలిమినేషన్ ప్రక్రియలో ముందంజలో ఉన్న అభ్యర్థుల బలం మారుతూ ఉండటంతో పోటీ చివరి రౌండ్ల వరకూ ఉత్కంఠంగా సాగింది. చివరికి రెండో ప్రాధాన్యత ఓట్ల కౌంటింగ్ పూర్తయిన తర్వాతే విజేత ఖరారైంది. కఠిన పోటీ మధ్య శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికై ఘన విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో మొత్తం 24,135 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 494 ఓట్లు చెల్లనివిగా తేలగా, 23,641 ఓట్లు మాత్రమే గణనలోకి వచ్చాయి. గెలుపొందాలంటే ఏ అభ్యర్థికైనా 11,822 ఓట్లు అవసరమైనప్పటికీ, మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనంతరం ఎవరూ ఆ మార్కును దాటలేదు. శ్రీపాల్ రెడ్డి 6,700 ఓట్లు, నర్సి రెడ్డి 4,778 ఓట్లు, హర్షవర్ధన్ రెడ్డి 4,421 ఓట్లు, పూల రవీందర్ 3,216 ఓట్లు, సరోత్తం రెడ్డి 2,347 ఓట్లు సాధించారు. ఈ ఫలితాలతో ఏ అభ్యర్థికీ విజయం ఖరారు కాలేదు. ఈ ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో ఎలిమినేషన్ ప్రక్రియ ఎన్నికల గమనాన్ని పూర్తిగా మార్చేసింది. మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీ నుంచి నిష్క్రమించగా, వారి ఓట్లు ప్రధానంగా ముందున్న అభ్యర్థులకు మళ్లాయి.10వ రౌండ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రకారం శ్రీపాల్ రెడ్డి 6,090 ఓట్లు, నర్సి రెడ్డి 4,842 ఓట్లు, హర్షవర్ధన్ రెడ్డి 4,451 ఓట్లు, పూల రవీందర్ 3,140 ఓట్లు, సరోత్తం రెడ్డి 2,304 ఓట్లు సాధించారు. ఈ స్థితిలో రెండో ప్రాధాన్యత ఓట్లే విజేతను తేల్చేలా మారాయి.

### తుది రౌండ్ - విజయం శ్రీపాల్ రెడ్డిదే

చివరి రౌండ్లలో పోటీ ఉత్కంఠగా మారినప్పటికీ, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో శ్రీపాల్ రెడ్డి ఆధిక్యంలో నిలిచారు. అధికారిక గణాంకాల ప్రకారం, ఆయన 12,003 ఓట్లతో విజయం సాధించారు. నర్సి రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో లభించిన ఆధిక్యం శ్రీపాల్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవిని అందించింది.

### ఉపాధ్యాయ వర్గాల్లో సంబరాలు

శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడంతో ఉపాధ్యాయ వర్గాల్లో సంబరాలు మొదలయ్యాయి. పీఆర్టీయూ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవాలు నిర్వహించాయి. ఉపాధ్యాయుల హక్కుల కోసం పాటుపడతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. కఠినమైన పోటీలో గెలిచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన భవిష్యత్తులో ఉపాధ్యాయ ఉద్యమాలకు అంకితంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.